

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

భారీగా తగ్గిన పోలింగ్

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే..
- పోలింగ్ పెంచడంలో అధికారుల వైఫల్యం





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ఎన్నికల కంటే పోలింగ్ శాతం ఈ ఎన్నికల్లో గణనీయంగా తగ్గడం గమనార్హం. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. పోలింగ్ సరళిపై పార్టీ శ్రేణులతో అభ్యర్థులు కసరత్తు చేశారు. గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల పోలింగ్ సరళితో, నేటి పోలింగ్ సరళిని బేరీజు వేసుకొని వాస్తవ పరిస్థితులను పోలింగ్ బూతుల వారీగా విశ్లేషిస్తున్నారు. ఇదిలావుంటే ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెజార్టీ స్థానాలు దక్కేలా వుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం 10శాతం పోలింగ్‌ను అదనంగా పెంచుతామని, ఇందుకు తగు చర్యలు తీసుకున్నామని అధికారులు చెప్పినా, ఇందులో ఘోరంగా విఫలమయ్యారు. గత ఎన్నికల కంటే 'పశ్చిమ'లో 2.62 శాతం పోలింగ్ తగ్గడం గమనార్హం. పోలింగ్ చిట్టీలు 89.12 శాతం, 96.52 శాతం పంపిణీ చేసినట్లు చెప్పిన అధికారులు ఆచరణలో అది కనిపించలేదు. వరంగల్ తూర్పులో గణనీయంగా 6.71 శాతం, పరకాలలో 4.9, వర్ధన్నపేటలో 3.69, మహబూబాబాద్‌లో 2.72 శాతం పోలింగ్ తగ్గడం గమనార్హం. పోలింగ్ పెంచడానికి అన్ని చర్యలు చేపట్టినట్టు చెప్పినా ఈ పోలింగ్ శాతాన్ని బట్టి ఓటర్లను చైతన్యవంతులను చేయడంలో ఎన్నికల కమిషన్, అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. గ్రేటర్ వరంగల్ నగరంలో అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్‌లలోని ఓటర్లకు ఓటర్ ఇన్‌ఫర్మేషన్ స్లిప్‌లను పంపిణీ చేయడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. ఈ విషయాన్ని ఓటర్లే స్వయంగా చెప్పడం గమనార్హం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెజార్టీ నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని

మిగతా2లో...



ర్యాష్ డ్రైవింగ్...

- మహిళ నర్స్ మృతి
- పోలీస్ అధికారి కుమారుడి నిర్లక్ష్యమే కారణం
- కాజీపేట పోలీస్‌స్టేషన్ ముట్టడి, బంధువుల రస్తారోకో ..

మెయిన్‌లో...



మృతురాలు కవిత(ఫైల్ ఫోటో)

కౌంటింగ్ నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు

- నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి
- కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి
- 23 రౌండ్లలో భూపాలపల్లి అసెంబ్లీ కౌంటింగ్ నిర్వహణ
- ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులకు మీడియా సెంటర్ ఏర్పాటు
- కౌంటింగ్ కేంద్రాల వద్దకు
- సెల్‌ఫోన్ అనుమతి లేదు : జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ పై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ... డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో మిని ఫంక్షన్ హాల్ లో భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ఇవి యంత్రాలు తరలింపు ప్రక్రియ సిసిటీవీ కెమెరాలలో రికార్డు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ నిర్వహణ లోని ఎన్నికల కమిషన్ నిబంధనల, మార్గదర్శకాల పై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల ఫలితాల వెల్లడి సమయంలో పోటీ తీవ్రత ప్రకారం రికౌంటింగ్ కోరే అవకాశం ఉంటుందని, అప్పుడు పాటించాల్సిన నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, ప్రతి కంట్రోల్ యూనిట్ లో నమోదయిన మొత్తం ఓట్ల వివరాలు చూపించి, తరువాత అభ్యర్థుల వారిగా వచ్చిన ఓట్ల వివరాలు అందరికి

మిగతా2లో...




క్షణిక సుకాల కోసం జీవితాలను కోల్పోవద్దు

- ఎయిడ్స్‌కు ఇప్పటికీ మందులేదు
- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె జయరాంరెడ్డి

వివరాలు8లో...

వర్ధన్నపేటలో గెలుపు ఎవరిది ?

- రేపే అభ్యర్థుల జాతకం
- గెలుపు ధీమాలో పార్టీల అభ్యర్థులు
- బీఆర్ఎస్‌కు అసమ్మతి సెగ నష్టమేనా..?
- క్రాస్ ఓటింగ్ కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా ?
- ఆరూరికి లక్ష మెజారిటీ కలేనా ?
- నాగరాజు వర్గీయుల మీద దాడి ఎవరికి లాభం..
- కాంగ్రెస్‌కు 'సానుభూతి' ఓటు బ్యాంకుగా మారేనా..?
- ఓటర్లు ఎవరివైపో రేపే తేలనుంది..



వివరాలు4లో...

అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం డిసెంబర్ 02, 2023 www.navatelangana.com

గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే తగ్గిన పోలింగ్ శాతం వివరాలు

నియోజకవర్గం	2018	2023	తగ్గుదల
జనగామ	86.19	84.01	-2.18
పాలకుర్తి	89.01	86.68	-2.33
స్టేషన్‌ఘన్‌పూర్	88.14	86.44	-1.7
పరకాల	89.51	84.61	-4.9
వర్ధన్నపేట	83.92	80.23	-3.69
వరంగల్ పశ్చిమ	59.21	56.59	-2.62
వరంగల్ తూర్పు	73.45	66.74	-6.71
నర్సంపేట	90.05	87.87	-2.18
ములుగు	82.75	82.9	0.15
భూపాలపల్లి	82.33	82.02	-0.31
మహబూబాబాద్	85.06	82.34	-2.72
డోర్నకల్	88.96	87.73	-1.23

భారీగా తగ్గిన పోలింగ్

ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతుంది. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి చోటా ఎగ్జిట్ పోల్స్‌పైనే చర్చ జరుగుతుండడం గమనార్హం. జిల్లాలో ఏయే స్థానాలు ఏ పార్టీ గెలుస్తుందన్న చర్చ జరిగింది. పోలింగ్ సరళిపై సైతం స్థానికులు చర్చించుకోవడం కనిపించింది. ఇదిలావుంటే ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ పోలింగ్ బూతుల ఏజెంట్లతోపాటు కీలక నేతలతో చర్చలు జరిపారు. పోలింగ్ సరళిపై ఆయా బూతుల వివరాలపై చర్చించి ఎక్కడెక్కడ ఎన్ని ఓట్లు వచ్చే అవకాశాలున్నాయో లెక్కలు తేల్చారు.

అత్యధికంగా నర్సంపేటలో, అత్యల్పం వరంగల్ పశ్చిమలో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక పోలింగ్ నర్సంపేట నియోజకవర్గంలో 87.87 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్ప పోలింగ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 56.59 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. 2018 ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలోనే అత్యధికంగా 90.05 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి పోలింగ్ 2.18 శాతం తగ్గింది. డోర్నకల్ నియోజకవర్గంలో గతంలో 88.96 శాతం పోలింగ్ జరగ్గా, ఈసారి 87.73 శాతం పోలింగ్ నమోదైంది. 1.23 శాతం పోలింగ్ తగ్గడం గమనార్హం. పాలకుర్తి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో 89.01 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ ఎన్నికల్లో 86.68 శాతం నమోదైంది. 2.33 పోలింగ్ తగ్గడం చర్చకు దారితీసింది.

వరంగల్ పశ్చిమ, తూర్పులో గణనీయంగా తగ్గిన పోలింగ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో గత ఎన్నికల కంటే అదనంగా 10 శాతం పోలింగ్ పెంచుతామని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రకటించినా, ఆచరణలో పోలింగ్ శాతాన్ని అదనంగా పెంచకపోగా, తగ్గడం గమనార్హం. రాష్ట్రంలో 29 నియోజకవర్గాల్లో తక్కువ పోలింగ్ శాతం నమోదవుతున్న నియోజకవర్గాల్లో వరంగల్ పశ్చిమ ఒకటని ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ క్రమంలోనే ఈ ఎన్నికలో 'పశ్చిమ'లో పోలింగ్ శాతం అదనంగా 10 శాతం పెంచాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. ఈ విషయంలో ప్రత్యేక కార్యాచరణతో పోతున్నట్లు కలెక్టర్ చెప్పినా, ఆ మేరకు క్షేత్రస్థాయిలో ఫలితం కనిపించలేదు. 'పశ్చిమ' నియోజకవర్గంలో ఓటరు స్లిప్పుల పంపిణీలో ఘోర వైఫల్యం కనిపించింది.

'తూర్పు'లో 6.1 శాతం పోలింగ్ తగ్గుదల

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 2018 ఎన్నికలతో పోలిస్తే 6.18 శాతం పోలింగ్ తగ్గడం చర్చనీయాంశంగా మారింది. గ్రేటర్ వరంగల్ నగరంలోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో పోలింగ్ గణనీయంగా తగ్గింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గత ఎన్నికలో 73.45 శాతం నమోదు కాగా, ఈ ఎన్నికల్లో కేవలం 66.74 శాతం మాత్రమే నమోదైంది. 6.1 శాతం పోలింగ్ తగ్గడం గమనార్హం.

పోలింగ్ చిట్టీల పంపిణీలో వైఫల్యం

గ్రేటర్ వరంగల్ నగరంలోని మూడు నియోజకవర్గాలు వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లోని నగర ఓటర్లకు పోలింగ్ చిట్టీలను పంపిణీ చేయడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్‌లలో వుండే ఓటర్లకు పోలింగ్ చిట్టీలు అందలేదని వాపోయారు. అధికారులు సమావేశాల్లో 89 శాతం, 90 శాతం పోలింగ్ చిట్టీలు పంచినట్లు నివేదికల్లో పేర్కొన్న క్షేత్రస్థాయిలో ఈ వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పర్యావసానంగా భారీగా పోలింగ్ తగ్గింది.

హన్మకొండ జిల్లాలో 68.80 శాతం

హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో 68.80 శాతం పోలింగ్ నమోదైంది. పరకాల నియోజకవర్గంలో 84.61 శాతం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 56.59 శాతం పోలింగ్ నమోదయ్యింది. వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 66.74 శాతం, నర్సంపేటలో 88.20 శాతం, వర్ధన్నపేట నియోజకవర్గంలో 80.23 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ జిల్లాలోని జనగామ నియోజకవర్గంలో 84.01 శాతం, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 86.44 శాతం, పాలకుర్తి నియోజకవర్గంలో 86.68 శాతం పోలింగ్ నమోదైంది. భూపాలపల్లి నియోజకవర్గంలో 82.02 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 73 వేల 633 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 1 లక్షా 35 వేల 884 మంది, మహిళలు 1 లక్షా 37 వేల 743 మంది వున్నారు. పురుషులు 1 లక్షా 11 వేల 739 మంది, మహిళలు 1 లక్షా 12 వేల 690 మంది ఓటర్లు, మొత్తంగా 2 లక్షల 24 వేల 432 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 53 వేల 342 మంది ఓటర్లుండగా, ఇందులో 2 లక్షల 8 వేల 598 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డోర్నకల్ (ఎస్టీ) నియోజకవర్గంలో 87.73 శాతం పోలింగ్ నమోదయ్యింది. గత ఎన్నికలతో పోల్చితే 1.23 శాతం పోలింగ్ తగ్గింది. నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 19 వేల 264 మంది ఓటర్లున్నారు. ఇందులో 1 లక్షా 8 వేల 210 మంది పురుషులు, 1 లక్షా 11 వేల 46 మంది మహిళా ఓటర్లున్నారు. ఇందులో మొత్తం 1 లక్షా 92 వేల 365 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 95 వేల 622 మంది పురుషులు 96 వేల 743 మంది మహిళలు ఓటు వేశారు.

గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో ఓటర్లకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

కౌంటింగ్ నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు

స్పష్టంగా తెలిసేలా చూపించాలని, ఆ వివరాలను పకడ్బందీగా నమో దు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14 టేబుల్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌం టింగ్ సూపర్వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్ ,మైక్రో అబ్జర్వర్ ఒక బందంగా వి ధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బందాలు అందుబాటులో ఉంటాయని, భూ పాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 23 రౌండ్లు ఎన్నికల కౌంటింగ్ ఉం టుందని, 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు తో కౌంటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5 ఈవిఎం లను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి, విసవి ప్యాట్ల ఓట్ల లెక్కింపు చేయడం జరు గుతుందని అన్నారు. కౌంటింగ్ హాల్లో అధికారులు సిబ్బంది మౌనంగా ఉం డాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని, ఎటువంటి సందర్భం ఎదురు ఉన్నప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయాల చూసు కోవాలని గందరగోళానికి గురి కావద్దని అన్నారు. వివిప్యాట్ స్లిప్పుల లెక్కిం పు అప్రమత్తంగా చేయాలని, అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమ క్షంలో ఆ స్లిప్పులను బ్లాక్ కవర్ లలో భద్రపర్చి సీల్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ప్రక్రియ మొత్తం వీడియో గ్రాఫీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత ఆ రౌండ్ లో ప్రతి అభ్యర్థికి వచ్చిన ఓట్ల వివరాలను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన పోర్టల్ లో నమోదు చేసి రిటర్నింగ్ అధికారికి అందించాలని , కంట్రోల్ యూనిట్లు ఓపన్ కాని పక్షంలో రిటర్నింగ్ అధికారికి వెంటనే సమాచారం అందించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమ తి లేదని , కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో సకాలంలో కౌంటింగ్ పూర్తయ్యే విధంగా సిబ్బంది ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్, ప్రతి రౌండ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఫలితాలు మీడియా సెంటర్ ద్వారా విడుదల చేయాలని, మీడియా సెంటర్ నందు పాత్రికేయులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ ఎస్పి తో కలిసి కౌంటింగ్ కేంద్రం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ, కిరణ్ ఖరే , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రిటర్నింగ్ అధికారి, డి.ఎస్పీ. రాములు, డీపీఆర్ఓ శ్రీదర్ ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలు, ఈవీఎం, వీవీప్యాట్లను

పరిశీలించిన కలెక్టర్లు, అధికారులు



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో...



హన్మకొండలో...



నర్సంపేటలో...



వరంగల్‌లో...



నర్సంపేటలో...



మానుకోటలో....

నవతెలంగాణ

హనుమకొండ

3

శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

అరూరి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు





నవతెలంగాణ-వర్ధన్నపేట / హసన్‌పర్తి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్,కవితల 28వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా దంపతులకి ప్రజాప్రతినిధులు నా యకులు కార్యకర్తలు పూల బోకెలు అందించే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామిరాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, కొండేటి మధు ,ఎర్ర గౌతం, హసన్‌పర్తి మండలం ఆరూరి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు బోడ యుగంధర్, బొక్క కుమార్, దూబల భాస్కర్, మేకల రమేష్, యూత్ నాయకులు నలిగేటి అనిల్‌కుమార్‌యాదవ్, వేల్పుల తిరుపతియాదవ్, నలిగేటి సాంబయ్య, గాజుల అనిల్, గాజుల క్రాంతి, శనిగరం ప్రశాంత్ తదితరులున్నారు.

పశ్చిమలో 40 వేల మెజారిటీతో గెలుస్తా

- నా గెలుపుకోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- సమావేశంలో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

గురువారం జరిగిన ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి 40 వేల మెజారిటీతో విజయం సాధిస్తానని నా గెలుపు కోసం కషి చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు అని బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఆశీర్వాదంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలవబోతున్నానని ధీమాను వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 56 శాతం పోలింగ్ జరిగిందని, ఇందులో ఎక్కువ శాతం మహిళలు, యువతీ, యువకులు, పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారన్నారు. అందరి సహకారంతో క్షేత్రస్థాయిలోని విషయాలను కూడా సమాచారం అందించి, నా గెలుపు కోసం కషి చేసిన మీడియా మిత్రులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలు తన గెలుపుకు కారణమన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 1,81,250 ఓట్లు పోల్ అయ్యాయని 56.61 శాతం పోలింగ్ జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తానని, ఏది ఏమైనాప్పటికీ మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరేనన్నారు. గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో గెలవబోతున్నానని తన గెలుపుతో మరింత బాధ్యత పెంచుతుందని బాధ్యతాయుతంగా పనిచేస్తానని యధావిధిగా ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ తాళ్ళపల్లి జనార్దన్ గౌడ్, కార్పొరేటర్ మామిండ్ల రాజు పలువురు కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణలో భాగస్వాములు కావాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు



నవతెలంగాణ-హన్మకొండ

హెచ్ఐవీ నియంత్రణలో సమాజంలోని అందరూ భాగస్వామ్యంకావాలని హన్మకొండ జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, హనుమకొండ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డాక్టర్ టి.మదన్ మోహన్‌రావు, అదనపు జిల్లా వైద్య అధికారి (లెప్రసీ, ఎయిడ్స్) అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ హెచ్ఐవీ నియంత్రణలో అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. వ్యాధిగ్రస్తులకు కావలసిన వైద్యపరమైన సదుపాయాలను అందిస్తామని వారి ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ హిమబిందు, రవీందర్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్‌రెడ్డి, పరిపాలనాధికారి చంద్రకళ, డాప్కో మేనేజర్ స్వప్న మాధురి, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్నకుమార్, హెచ్ఈఈఓ చంద్రశేఖర్, హెచ్ఈఓ సందెల శ్రీనివాస్, డిప్యూటీ డెమో ప్రసాద్, డాప్కో సిబ్బంది రమేశ్, కమలాకర్, కరుణ మైత్రి పాజిటివ్ నెట్వర్క్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల శిక్షణ విద్యార్థినిలు, లెప్రసీ, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

హసన్‌పర్తి : ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని టీఎస్ఆర్‌జేసీ బాలికల గురుకుల కళాశాల హసన్‌పర్తి ప్రిన్సిపాల్, కెప్టెన్ ఇందుమతి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ బాలికల గురుకుల కళాశాలలో ఎన్‌సీసీ 8(టీ) బాలికల బెటాలియన్ విద్యార్థినీలు ఎయిడ్స్ డేను పురస్కరించుకొని కళాశాల నుంచి ఎర్రగట్టుగుట్ట జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూళనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ విద్యార్థినీలు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఆకుతోట సాంబయ్య, ఉపాధ్యాయులు సదానందం, మహేష్, ఎన్‌సీసీ విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



నవతెలంగాణ - హన్మకొండ

ఈనెల 3న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమ కొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద జరగనున్న ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించి వాటి గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాల ఓట్లలెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్, ఎల్ఈడి, తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను గురించి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఏర్పాట్లు చేయాల్సి ఉంటే త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద ఉన్న భద్రతను గురించి అక్కడ పహారాలో ఉన్న భద్రత బలగాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 24గంటల పాటు భద్రతా బలగాలు పహారాతోపాటు, సీసీ కెమెరాలతో భద్రత కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. డిసెంబర్ మూడో తేదీన ఉదయం 8 గంటలకు పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల కు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ముందస్తుగా లెక్కింపు ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్‌హాలుకు ఈవీఎంల తరలింపు ప్రక్రియ సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

కౌంటింగ్ నిర్వహణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సంబంధించి అధికారులు సిబ్బంది ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, నిబంధనలను గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్ల వివరాలు చూపించి, ఆ తరువాత అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు అందరికీ స్పష్టంగా తెలిసేలా చూపించాలన్నారు. ఆ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కౌంటింగ్ హాలులో 14 టేబుల్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రోఅబ్జర్వర్ ఉంటారని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో 17రౌండ్లు, వరంగల్ నియోజకవర్గంలో 18రౌండ్ల ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి 8కౌంటర్లు, పరకాల నియోజకవర్గానికి నాలుగు కౌంటర్లు ఏర్పాటుచేసి ముందుగా పోస్టల్ బ్యాలెట్ లను లెక్కిస్తారని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నమోదు అయ్యేలా చూసుకోవాలని పేర్కొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియకు రిటర్నింగ్ అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్, ప్రతి రౌండ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఫలితాలను మీడియా సెంటర్ ద్వారా విడుదల చేయాలని, మీడియా సెంటర్లో ఉండే పాత్రికేయులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో గెలుపెవరిది ..?

- గెలుపు ధీమాలో పార్టీల అభ్యర్థులు
- బీఆర్ఎస్‌కు అసమ్మతి సెగ నష్టమేనా..?
- క్రాస్ ఓటింగ్ కాంగ్రెకు కలిసొచ్చేనా...!
- నాగరాజు వర్గీయులపై దాడి ఎవరికి లాభం
- ఓటర్లు ఎవరివైపో రేపే తేలనుంది..



నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థుల జాతక ఫలితాలు ఆదివారం వెలవడనున్నాయి. జిల్లా ఎన్నికల అధికారులు ఆ దిశగా ఫలితాల విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ అధికం కావడంతో గెలుపు తమదేనంటూ ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. గత రెండుపర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ లక్ష మెజారిటీ ఓట్లతో గెలుస్తానన్న దీమాతో ఉండగా ప్రత్యర్థి కాంగ్రెస్‌అభ్యర్థి కేఆర్.నాగరాజు మాత్రం ప్రజలు తమ వైపే ఉన్నారని గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో ఎమ్మెల్యేగా సేవలందించిన తనకు ప్రజల మద్దతు ఉందంటూ బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ తన ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఏదీ ఏమైనప్పటికి ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఆదివారం జిల్లా అధికారులు ప్రకటించే ఫలితాలతో అభ్యర్థుల జాతకం తేలనుంది. నవంబర్ 30వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ఫలితాల ప్రకటన కోసం ఆయా పార్టీల శ్రేణులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. చివరకు విజయం ఎవరిని వరించేనో ఆదివారం జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించే ఫలితాల మీద ఆధారపడి ఉంది.

బీఆర్ఎస్‌కు అసమ్మతి సెగ నష్టమేనా..?

వర్ధన్నపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో రేకెత్తిన అసమ్మతి సెగ ఆ పార్టీకి ఎంతమేరకు నష్టం చేకూరనుందో ఆ పార్టీ శ్రేణులు అంచనా వేయలేకపోయారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి, హసన్‌పర్తి మండలాల్లో ఎన్నికలకు ముందే అసమ్మతిసెగ మొదలైంది. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు నేతృత్వంలో కొంత మంది అసమ్మతి వాదులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు వ్యతిరేకంగా మంత్రిని కలిసి వినతి పత్రం కూడా సమర్పించినట్లు ఆరోపణలు ఒకవైపు... మరో వైపు కొంత మంది ప్రజాప్రతినిధులు పార్టీని వదిలి ఇతర పార్టీల కండువా కప్పుకోవడంతో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గెలుపుకు గొడ్డలిపెట్టులాగే కనిపించింది. దీంతో అధిష్టానం కలుగజేసుకొని డీసీసీబీ చైర్మన్, ఎమ్మెల్యే వర్గీయులకు నచ్చజెప్పి పార్టీకి నష్టం జరగకుండా చూడాలని ఆదేశాల జారీ చేయడం ఆ పార్టీ అభ్యర్థి గెలుపుకు ఎంతవరకు కలిసి వస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వంత పార్టీలోనే ఎమ్మెల్యే అభ్యర్థికి తీవ్రవ్యతిరేకత రావడం, ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడిపై కొన్నినిందలు వైరల్‌కావడంతో అధిష్టానం సీరియస్‌గా తీసుకొని అందరిని కలుపుకొని పోవాలని ఎమ్మెల్యేకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎమ్మెల్యే ఆ దిశగా పట్టించుకోకపోవడం కూడా ఆ పార్టీ శ్రేణులకు అసంతృప్తే మిగిలిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్‌కు క్రాస్ ఓటింగ్ కలిసి వచ్చేనా..?

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు వర్గీయుల మీద ఎమ్మెల్యే ఆరూరి వర్గీయులు దాడిచేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలతో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద నష్టం జరిగిందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఓటుకు రూ.వెయ్యి చొప్పున పంపకాలు చేపట్టగా ఏ పార్టీ శ్రేణులు కూడా అడ్డు చెప్పలేదు. అయితే కాంగ్రెస్ పార్టీ వారు పంపకాలకు సిద్ధం కావడంతో ఎమ్మెల్యే వర్గీయులు దారికాచి కాంగ్రెస్ వర్గీయులపై దాడులకు పాల్పడడం కొంత మేరకు బీఆర్ఎస్‌కు కలిసి రాలేదనే వాదనలున్నాయి. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అడ్డుకోవడం వల్లే ఓటర్లకు డబ్బులు పంపిణీ కాలేదనే అక్కసుతోనే ఓటర్లు కాంగ్రెస్‌పై సానుభూతి చూపి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఓ వైపు అసమ్మతి సెగతో బీఆర్ఎస్ పార్టీలో తలనొప్పిగా మారడంతో ఆ పార్టీలో ఉన్న అసమ్మతివాదులు ఎమ్మెల్యేపై అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీకి క్రాస్ ఓటింగ్‌కు సహకరించినట్లు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అసమ్మతి వాదులతో పాటు సానుభూతి కాంగ్రెస్ పార్టీకి ఎంతవరకు కలిసి వస్తుందో ఎన్నికల ఫలితాల్లో తేలనుంది.

ఆరూరికి లక్ష మెజారిటీ కలేనా..?

రెండు పర్యాయాలుగా వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఆరూరి రమేష్ విజయం సాధించగా ఈ సారి లక్ష మెజారిటీ కలేనా అన్న వాదనలు వినిపిస్తున్నాయి. లక్ష మెజారిటీతో తన గెలుపు సాధ్యమని ధీమా వ్యక్తం చేసి ప్రచారంలో దూసుకుపోయిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు లక్ష మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కూడా మంత్రి కేటీఆర్ తన ప్రసంగంలో ఆరూరి రమేష్ గెలుపు ఖాయమైందని ఇక మెజారిటీ కోసమే ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఓ వైపు బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి వాదులు, మరోవైపు ఎమ్మెల్యే బాదితులు, అసంతృప్తి వాదులు, ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీ వర్గీయులపై దాడి తీరును చూస్తే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి లక్ష మెజారిటీ కలగానే మారనుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఆరూరి రమేష్‌కు లక్ష మెజారిటీ సాధ్యసాధ్యాలు, గెలుపు, ఓటములు ఆదివారం జిల్లా ఎన్నికల అధికారులు విడుదల చేసే ఫలితాల్లో తేటతెల్లం కానుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

సొసైటీ డైరెక్టర్‌కు పెద్ది పరామర్శ



నవతెలంగాణ-ఖానాపురం

మండల సొసైటీ డైరెక్టర్ వేములపల్లి సునీత గత రెండు రోజుల క్రితం ఖానాపురం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి హన్మకొండలో ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొందుతుంది. సమాచారాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి బాధిత మహిళను హాస్పటల్లో కలిసి పరామర్శించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, సొసైటీ వైస్‌చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, పార్టీ నాయకులు దేవినేని ప్రసాద్,వేముల వెంకటేశ్వరరావులు ఉన్నారు.

ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు సిద్ధం చేయండి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య
- మూడు నియోజకవర్గాల కౌంటింగ్‌కు ఏర్పాట్లు



నవతెలంగాణ-వరంగల్

ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదే శించారు. శుక్రవారం ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షణ్ముగరాజన్, రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీ వాకడే, కష్ణవేణి లతో కలిసి వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమ క్షంలో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహించిన ఫామ్ 17సి పరిశీలించారు. ఈ సందర్భంగా సాధన పరిశీలకులు మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అన్నిసక్రమంగా ఉన్నాయని, స్క్రూటినీ పూర్తయిందని అన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్, అబ్జర్వర్ సమర్పించిన పోలింగ్ ఓట్ల వివరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మూడు నియోజకవర్గాల్లో సక్రమంగా పోలింగ్ నమోదు ప్రక్రియ జరిగిన నేపథ్యంలో ఎక్కడ కూడా రీపోలింగ్ చేయాల్సిన అవసరంలేదని కౌంటింగ్ ఏర్పాట్లు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అనంతరం జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్, సాధారణ పరిశీలకులు షణ్ముగరాజన్ ఆర్‌వోలతోకలసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫారం 17సి ధ్రువపత్రాలు ఆయా గోడౌన్‌లలో భద్రపరచి సీల్ వేయడం జరిగింది.

కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణితో కలిసి ఏనుమాముల మార్కెట్‌యార్డులో వేర్వేరుగా 3 కేంద్రాల్లో ఈ నెల 3న నిర్వహించే కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించి పక్కడ్బందీ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వాసుచంద్ర, ఎంఓ అబిద్‌అలీ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, ఈఈలురాజయ్య, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకున్న వారికి కృతజ్ఞతలు

- వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ శాసన సభా ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలువు కోసం , నా గెలుపు కోసం రాత్రి పగలు కష్టపడిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, యువకులకు, వివిధ కులసంఘాల పెద్దలకు పేరు పేరునా ప్రతీ ఒక్కరికి బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ శుక్రవారం ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరగడం, రాష్ట్రంలోనే అత్యధికంగా 80శాతం పైగా పోలింగ్ నమోదు కావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. నిన్న జరిగిన పోలింగ్ సరళిని చుస్తే సుస్థిర పాలన అందించిన కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. ముఖ్యంగా వర్ధన్నపేట ఓటరు మహాశయులు వర్ధన్నపేట నియోజకవర్గ అభివద్ధికి మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి, మూడోసారి ఎమ్మెల్యేగా మా అరూరి రమేషే ఉండాలని సమయం వెచ్చించి ఓటు హక్కు వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నన్ను ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు, నా గెలుపు కోసం కషి చేసిన పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతీ ఒక్కరికీ పేరుపేరు నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధిక పోలింగ్ ఎవరి లాభం ..!?

- గెలుపు ఓటములపై పార్టీల శ్రేణులు మల్లాగుల్లాలు..
- అధికార పార్టీలో ఓటర్ల సొమ్ము పక్కదారి..
- పలు చోట్ల నిలదీత..గలాటలు : గెలుపుపై ఎవరి ధీమా వారిదే...



నవతెలంగాణ-నర్సంపేట

కిందటి నెల 30న సాధారణ ఎన్నికల సంఘం నిర్వహించిన తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గ ఓటర్లు 87.87 శాతం అత్యధిక స్థాయిలో పోలింగ్‌లో పాల్గొని జిల్లాలోముందు వరసలో నిలిచారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికంగా నమోదైన పోలింగ్‌తో అభ్యర్థుల్లో ఎవరికి లాభించే అవకాశం ఉందనే చర్చసాగుతుంది. పోలింగ్ రోజు ఉదయం నుంచి కొంత మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం 12 గంటల తర్వాత పుంజుకొంది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల నడుమసాగిన ఈ ఎన్నికల పోటిలో పోలింగ్‌పై ఉత్కంఠత నెలకొన్నది. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపుపై బలమైన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీ ముఖ్య శ్రేణి నాయకత్వంతో పోలింగ్ సరళీపై పోస్టుమార్టం చేసే పనిలో మల్లాగుల్లాలు పడుతున్నారు. ఇదిలా ఉంటే ఎవరి బలాలు వారికే ఉన్నా డబ్బు పంపిణీ మాత్రం విచ్చల విడిగా సాగినట్లు తెలుస్తుంది. అధికార పార్టీ నుంచి ఓటర్లకు ముట్ట జెప్పడానికి ముఖ్యశ్రేణి కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులకు అందజేసిన డబ్బులు భారీ స్థాయిలో పక్కదారి పట్టినట్లు ప్రచారం సాగుతుంది. పట్టణంలో పలు వార్డుల్లో ఆ పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్ భర్తపై దాడికి పూనుకొన్న సంఘటన దావనంలా వ్యాప్తించింది. పలువురు ప్రజాప్రతినిధులు సొంత పార్టీల కార్యకర్తల నుంచి సాధారణ ఓటర్ల వరకు డబ్బు పంపిణీలో జరిగిన అవకతవకలపై నిలదీతలు,చీత్కారాలు ఎదుర్కోవడం చర్చనీయంశంగా మారింది. ఓటర్లకు ముట్టజెప్పాల్సిన డబ్బులు పక్కదారి పట్టడంతో ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకత్వం గెలుపుపై బలమైన ధీమా వ్యక్తం చేసేందుకు సాహసించలేకపోతున్నారు. కొందరి కక్కుర్తి బుద్ధి వల్ల డబ్బు అందని సానుభూతిపర ఓటర్లు కూడా అసహనం, ఆగ్రహంతో మరోపార్టీ అభ్యర్థికి ఓటేసి ఈసడించుకున్నట్లు చర్చ సాగుతుంది.

డబ్బు పంపిణీ వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ వాటిల్లిందని ఆ పార్టీకి చెందిన నాయకులు పలువురు వాపోతున్నారు. ఏదేమైనా ఎ మ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ ఐదేండ్లలో చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు గెలిస్తాయనే బలమై న నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇక కాంగ్రేస్ అభ్యర్థి దొం తి మాధవరెడ్డి ఆ పార్టీ నాయకత్వం గెలుపు తమదేననే విశ్వాసంలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీలో అవకతవకలు, బలంగా వీచిన ప్రభుత్వ వ్యతిరేక పవ నాలు తమకు లాభిస్తాయనే ధీమాతో కన్పిస్తున్నారు.

అధిక పోలింగ్ ఎవరికి లాభించేనూ..!

ఊహించనీ రీతిలో నమోదైన పోలింగ్ ఏ పార్టీకి చెందిన అభ్యర్థులకు లాభం చేకూరుతుందనే చర్చ ఉత్కంఠత రేపుతుంది. అధిక పోలింగ్ తమ వల్లనే నమోదైనట్లు బీఆర్ఎస్ శ్రేణులు బలంగా చెప్పుకుంటుండగా ప్రభుత్వ వ్యతిరేతతో అధిక మంది ఓటర్లు పోలింగ్ స్టేషన్‌ల వద్దకు చేరుకొని తమ చైతన్యాన్ని ప్రదర్శించారని కాంగ్రేస్ నాయకత్వం భావిస్తుంది. ఆరు మండలాలలో 283 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 2,32,179 ఓటర్లు ఉండగా 2,04011మంది ఓటేశారు. పోలింగ్ సాయంత్రం వరకు కొనసాగడంతో అధికారులు నమోదు సంఖ్యను అర్ధరాత్రి కూడా వెల్లడించలేకపోయారు. మొత్తంగా 87.87 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. పురుషులు 1,14,358 మంది ఓటర్లు ఉండగా 1,00863 మంది, 1,17,815 మంది మహిళలో 1,03145 మంది ఓటర్లు తమ ఓట హక్కును ఉపయోగించుకున్నారు. ఇతరులు ఆరుగురు ఉండగా ముగ్గురు ఓటేశారు. మొత్తం పోలింగ్ స్టేషన్‌లలో చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలోని 196వ పోలింగ్ స్టేషన్‌లో 552 మంది ఓటర్లకు 531 మంది ఓటేశారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌ల కన్నా 96శాతం అధిక పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా నర్సంపేట పట్టణంలోని 149వ పోలింగ్ స్టేషన్ పరిధిలో 1035 మంది ఓటర్లకు740 (71.11శాతం) మంది మాత్రమే ఓటేసినట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

ఎయిడ్స్ నిర్మూళనకు ప్రతి ఒక్కరు సహకరించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మట్టెవాడ

ఎయిడ్స్ రోగం అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని అందుకే ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి పట్ల జా గ్రత్త వహించాలని వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన అధ్యక్షతన శుక్రవారం వరంగల్‌లోని ఐఎంఐ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన అందరితో ఆయన ఎయిడ్స్ నియంత్రణతో పాటు ప్రతి ఒక్కరికి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ట్రాన్స్ జెండర్స్ పాజిటివ్ పేషంట్స్ వారి అనుభవాలను వివరిం చారు. అనంతరం ముఖ్య అతిథుల చే తుల మీదుగా హెచ్ఐవీ వ్యాధి నిర్మూలనకార్యక్ర మంలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బందికి ఉత్తమ సేవలందించినందుకు వారికి మెమెంటో, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలతోపాటు, స్వచ్ఛంద సంస్థల, ప్రభుత్వరంగ సంస్థల సహకారంతో నేటి వరకు వ్యాధిగ్రస్తుల సంఖ్య క్రమంగా తగ్గడం జరిగిందని, ఈ వ్యాధి అంటించుకునే వ్యాధి అని, వ్యాధిగ్రస్తులకు పూర్తిగా ఏఆర్టి సెంటర్ల ద్వారా మందులు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఐసీటీసి సెంటర్ల ద్వారా హెచ్ఐవి పరీక్షల నిర్ధారణ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు.అనంతరం గౌరవ అతిథులు ఎంజిఎం సూపరింటె డెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఎంజీఎం మెడిసిన్ హెచ్ఓడి, ఎంజిఎంలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు అందిస్తున్నటు వంటి సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో బిక్షపతిరావు, డాక్టర్ బందెల్లి మోహన్, డాక్టర్ కస్తూరి ప్రమీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుదర్సింగ్, అడిషనల్ డిఎంహెచ్‌వో ప్రకాష్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ సూర్యప్రకాష్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ రామకృష్ణ ప్రోగ్రామ్ ఆఫీసర్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు డాక్టర్ భరత్‌కుమార్, డాక్టర్ కిరణ్,అనుపమ డిపిఎంఓ, రామకృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన మాలోతు స్వామి ప్రమాదవశాత్తు ఇటీవల మతి చెందాడు. పదవతరగతి 2004-05 బ్యాచ్ స్నేహితులు స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేసి రూ. 50 వేల ఆర్థిక సహాయం మిత్రుని భార్యకు సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్ చేతుల మీదుగా మిత్రులు అందించారు. కార్యక్రమంలో రఘుమోహన్, శ్రీను, రమేష్, రాజశేఖర్, రవి, రంజిత్, రవీన్, రఘు, ఆళ్వార్, అశోక్, వెంకటేష్, సుజన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఓర్వలేకనే ప్రతిపక్షాల కుట్ర

నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్‌లో తన ఎదుగుదలను ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు తనపై కుట్రపన్ని కూలీలతో దుష్ప్రచారం చేశారని బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మిడిశెట్టి సదానందం శుక్రవారం తెలిపారు. పెద్దకొడపాక గ్రామంలో ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలు తాను నిర్వహించలేదని, తనపై బురద చల్లడానికి కూలీలతో మాట్లాడించారన్నారు.

పోలీస్ కిష్టయ్య 14వ వర్ధంతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



తెలంగాణ ఉద్యమ మలిదశ తొలి అమరుడు పుట్ట కొక్కుల కిష్టయ్య (పోలీస్ కిష్టయ్య) 14వ వర్ధంతి మండలంలోని శివునిపల్లి గ్రామంలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ భూర్ల శంకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ సమక్షంలో స్ఫూర్తి ప్రధాలతల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరుపుతున్నామన్నారు. పోలీస్ కిష్టయ్య తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించి జై బోలో తెలంగాణ అంటూ, తన మరణంతోనైనా స్వరాష్ట్ర కాంక్షతో, అమరుడయ్యారన్నారు. కిష్టయ్య ఆశయ సాధనకు పాటుపడాలని, మలిదశ ఉద్యమంలో తొలి అమరత్వంగా ప్రభుత్వం గుర్తించి, ప్రభుత్వమే అధికారికంగా సంస్మరణ దినోత్సవంగా నిర్వహించాలని, ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ప్రతిష్టించాలని, రాష్ట్ర పోలీస్ శాఖ స్మారక అవార్డును నెలకొల్పాలని కోరారు. ఈకార్యక్రమంలో శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సొసైటీ కార్యదర్శి చెన్నూరి వెంకటేశ్వర్లు, యూత్ కార్యవర్గ సభ్యులు పిట్టల అనిల్, శాగ సురేష్, శేఖర్, రేగుల శ్రీకాంత్, చంద్రు, వెంకటేష్, వేణు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

86.88 పోలింగ్ శాతం నమోదు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం లోని 294 ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో 2,18,484 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. శుక్రవారం రోహిత్ సింగ్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని 6 మండలాల్లో 294 పోలింగ్ కేంద్రాల్లో 2 లక్షల 51 వేల 490 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 2,18,484 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. పురుషులు 1,09,143, మహిళలు 1,09,335, ఇతరులు 6 తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని పురుషుల కన్నా మహిళలు 192 మంది అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాలు అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



శ్రీ వీరాచల జీడికంటి శ్రీ సీత రామచంద్ర స్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఎదురుకోళ్ళ మహోత్సవం సందర్భంగా గురు వారం రాత్రి శ్రీ సీతరామచంద్ర స్వామి వారికి, అర్చకులకు నూతన పట్టు వస్త్రాలను జన గామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్య క్షులు, లింగాల ఘణపురం మండల ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి దం పతులు సమర్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన శనిగరం మరణించగా శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మాజీ సర్పంచ్ పేరాల సుధాకర్, ఉప సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, నాయకులు బొట్టు చేరాలు, చొక్కయ్య, యాదగిరి, అశోక్ పాల్, క్రిష్ణ, నాగరాజు, మనోజ్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో 39 వేల 487 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు

నవతెలంగాణ-గూడూరు

శాసనసభ ఎన్నికల్లో గూడూరు మండలంలో 39 గ్రామపంచాయతీలలో 51 పోలింగ్ బూత్‌లలో గురువారం జరిగిన ఎన్నికల్లో 84 శాతం పోలింగ్ పూర్తయింది. మండలంలో మొత్తం 46,591 మంది ఓటర్లు ఉండగా 39, 487 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలోని రవీంద్రభారతి పాఠశాలలో 2009-10 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన పాఠశాల డైరెక్టర్ నకిరబోయిన కుమారస్వామి, ఉపాధ్యాయులు శేషాద్రి మల్లయ్య, వీరగోని సత్యం, పసునూటి రమణయ్య, ఐరబోయిన భిక్షపతి, బండ నిరంజన్ రెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, కందకట్ల హరికృష్ణ, ప్రకాష్, ఎర్ర రాకేష్ రెడ్డిలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి మెమొంటోలు బహుకరించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీకాంత్, ప్రశాంత్, రమేష్, శృతి, దివ్య, గీత, సింధుజ, రజిత, సరిత, శ్వేత, మహేష్, రాజు, కిరణ్, వెంకటేష్, రజనీకర్, సాయిరాం, చిరంజీవిలు పాల్గొన్నారు.

గెలుపు తథ్యం.. ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ



శాసనసభ ఎన్నికల్లో తమ గెలుపు తథ్యమని బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి ఐక్యతతో ప్రజలు ఓట్లు వేశారన్నారు. తమను ఆదరించి ఆశీర్వదించి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఓట్ల లెక్కింపులో తన గెలుపు పై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తమ గెలుపుకు కృషి చేసిన బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు నాయకులతో పాటు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన గెలుపును ఆకాంక్షిస్తూ ఇతర నియోజకవర్గాలు, జిల్లా, రాష్ట్ర, ఆయాదేశాల నుండి వచ్చి మద్దతు తెలి పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు శ్రేణులు భౌతిక దాడులకు దిగడం సరైనది కాదన్నారు. బిజెపి అభ్యర్థి తాడు బొంగరం లేకుండా చిన్నపిల్లల్లాగా ప్రవర్తించడం అవి వేకమన్నారు. తమ గెలుపు కోసం సహకరిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్త కృష్ణప్రసాద్‌పై బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రక టించారు. తమ గెలుపు ప్రజలదని ప్రజల వెంట ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నన్నారు ఈసమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధి లింగం, రైతు బంధు జిల్లా కన్వీనర్ ఇ.రమణారెడ్డి, జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్, టీఆర్ఎస్ నాయ కులు డాక్టర్ రాజమౌళి, పి.లింగయ్య, పశువుల ఏబెల్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది: ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రానున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. అవినీతి, డబ్బు సంపాదనకు కాకుండా ప్రజాసేవకు ప్రజలు ఓట్లు వేశారన్నారు. తమ గెలుపు ఖాయం అయిందన్నారు. తమకు ఓట్లు వేసి గెలుపు కోసం సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వారికి అధికారంలోకి వచ్చే హక్కు ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎండి అన్వర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 3న చేపట్టే సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికలు-2023 గత నెల 30న జరిగిన విషయం తెలిసిందే. జనగామ మం డలం పెంబర్తి విబిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ఈనెల 3న చేపట్టనున్నారు. అధికారులతో నిర్వహించిన ఈసమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలు ఎన్నికల నిబం ధనల ప్రకారం వ్యవహరించాలని, కౌంటింగ్ విధులలో ఉన్న సిబ్బందికి కావలసిన వసతులు కల్పించాలని, మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వెంట వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మాస్టర్ ట్రేనర్స్ తో తీసుకోవాల్సిన చర్యలు, వ్యవహరించాల్సిన విధుల గురించి శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ జరుగుతున్న ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు



కలెక్టర్, పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా అధికారులు, సంబంధిత ఎన్నికల సిబ్బంది పాల్గొ న్నారు.

అంగరంగ వైభవంగా శ్రీవీరాచల జీడికంటి సీతారాముల కళ్యాణం



పట్టు వస్త్రాలు సమర్పించిన జడ్పీటీసీ దంపతులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

సుప్రసిద్ధ ప్రసిద్ధి గాంచిన రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీవీరాచల జీడికంటి శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసం బ్రహ్మోత్సవాలు సన్నాయి, మేళతాళాలు, డోలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తుల కరధనుల నడుమ శ్రీరామనామంతో శ్రీవీరాచలకొండ మారుమోగగా శ్రీసీతారాముల కళ్యాణం అంగరం గవైభవంగా కమనీయం, రమణీయంగా శుక్రవారం జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి జడ్పీటీసీ దంపతులు గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈకళ్యాణమహోత్సవంలో 46 మంది దంపతులు నిర్వహించారు. ఆర్యవైశ్య లింగాల గణపురం మండలం ఆధ్వర్యంలో 1500 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులు దారం అశోక్ కుమార్, సెక్రెటరీ గొడిశాల శివరామకృష్ణ, ట్రెజరర్ మెతుకు అనంత రాములు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. కళ్యాణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్, రఘుపతి, భారీ బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖా అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారావు, మహేందర్, ఈఓ శేషుభారతి, చైర్మన్ సానిక మధు, మర్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, వేదపండితులు, శ్రీనివాసాచార్యులు, విజయసారథి, రాఘవాచార్యులు, మురళీకృష్ణచార్యులు, ఆలయ సిబ్బంది కెకె.రాములు, మల్లేశం, భరత్, భక్తులు పాల్గొన్నారు.

ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు: మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం



గత నెల 30 వతేదీనన జరిగిన ఇల్లందు శాసనసభ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొని మండలంలో అన్ని పంచాయతీలలోని 43 బూత్‌లలో అధిక శాతంతో ఓటింగ్ వేసినటువంటి ఓటర్ మహాశయులందరికీ కూడా పేరుపేరున మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా ఈ యొక్క ఓటింగ్ సజావుగా సాగడం కోసం అనునిత్యం సహాయ సహకారాలు అందించిన పోలీస్ సిబ్బంది, పోలింగ్ శాతం ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకు వెళ్తూ పోలింగ్ లో ప్రజలందరూ పాల్గొనే విధంగా చైతన్య పర్చిన మీడియా మిత్రులకు, ఎన్నికల కార్యాలయంలో విధులు నిర్వహించినటువంటి ఉద్యోగస్థులకు, ఆయా బూతులలో వసతులను ఏర్పాటు చేసిఅటు అధికారులకు, ఓటర్లకు ఎటువంటి లోటు లేకుండా విధులు నిర్వహించినటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు పేరు పేరున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

c m y k

మండల ఓటర్లకు సీపీఎం కృతజ్ఞతలు

నవతెలంగాణ-గార్ల



గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గం నుండి సీపీఎం అభ్యర్థిగా పోటీ చేసిన దుగ్గి కృష్ణ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసిన ఓటర్లకు సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు గురి కాకుండా సీపీఎం పార్టీ అభ్యర్థికి అండగా నిలిచి ఓట్లు వేసిన సీపీఎం శ్రేణులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు, వ్యాపారస్తులకు, యువతి, యువకులకు, ఉద్యోగస్తులకు, నిరుద్యోగులకు, మహిళలకు, రాజకీయ పార్టీలకు, వివిధ ప్రజాసంఘాల నాయకులకు, స్నేహితులకు,శ్రేయోభిలాషిలకు, చిరు వ్యాపారస్తులకు, ఉపాధ్యాయులకు ఎర్ర జెండాకు అండగా నిలిచి తమ విలువైన ఓటు హక్కు ను సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణకు ఓట్లు వేసిన వారందరికీ సీపీఎం గార్ల మండల కమిటీ నుండి ధన్యవాదాలు తెలిపారు.ప్రచారం ముగిసేంత వరకు వార్తలు కవర్ చేసిన జర్నలిస్టు సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆస్ట్రేలియాలో ఎత్తైన శిఖరం అధిరోహించిన యశ్వంత్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్య తండ వాసి భూక్యా యశ్వంత్ నాయక్ శుక్రవారం ఆస్ట్రేలియాలోకోస్కియుస్కోనులో ఎత్తయిన శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించినట్లు యశ్వంత్ తెలిపారు. ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన శిఖరాలను అధిరోహించే సవాల్‌లో భాగంగా ఇది నా మూడవ శిఖరాగ్ర సమావేశమన్నారు. యశ్వంత్ ఆస్ట్రేలియాలో ఎత్తైన శిఖరాన్ని అధిరోహించడంతో వారి తల్లిదండ్రులు భుక్యా జ్యోతి, రామ్మూర్తినాయక్‌లు, గ్రామవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు

గతంలో కంటే తగ్గిన ఓటింగ్ శాతం..!

2018లో- 88.96 శాతం 2023లో 87.73 శాతం

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భారీ బందోబస్తుల మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగానే ఓటింగ్ సరళి కొనసాగింది. అయితే కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటింగ్ శాతం పెంచాలని వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేగాక సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసిన ఓటింగ్ శాతం గతంలో కంటే పెంచలేకపోయారు. ఓటు వేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు చైతన్యం కాగ, పట్టణ కేంద్రంలోని ఓటర్లు మాత్రం పెద్దగా ఆసక్తి చూపలేదని చర్చ జరుగుతుంది, గతంలో కంటే డోర్నకల్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓటింగ్ శాతం తగ్గినట్లు ప్రభుత్వ అధికారికి లెక్కలు తెలుపుతున్నాయి. డోర్నకల్ నియోజకవర్గంలో రెండు లక్షల 19, 264 మంది ఓటర్లు ఉండగా. వీరిలో పురుషులు లక్ష 8వేల 280 మంది ఉన్నారు. మహిళలు ఓటర్లు లక్ష 11 వేల 46 మంది ఉన్నారు.ట్రాంజెండర్ ఓటర్లు 8 మంది ఉన్నట్లు డోర్నకల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 88.96 శాతం ఓటింగ్ నమోదు కాగా, 2023 లో 87.73 శాతం మాత్రమే ఓటింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. గతంలో కంటే నేడు కొంచెం ఓటింగ్ శాతం తగ్గిందని తెలుస్తుంది, అందులో ముఖ్యంగా పట్టణ కేంద్రంలో ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపడం పోవడంతో రెండు శాతం తగ్గిందన్నారు. మొత్తం డోర్నకల్ నియోజకవర్గంలో 1,92,000 365 మంది ఓట్లు వేయగా, అందులో పురుషులు 95 వేల 62 మంది ఓట్లు వేయగా, మహిళా ఓటర్లు 96 వేల 743 మంది ఓటింగ్ లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.


మండలంలోని పోలింగ్ బూత్‌లలో నమోదైన ఓటింగ్ శాతం

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజక వర్గంలోని బయ్యారం మండలంలోని 43 పోలింగ్ బూత్‌లలో గత నెల 30న పోలింగ్ స్టేషన్ ఓటింగ్, నమోదైన శాతం బూతు వైజ్ గా ఈక్రిందివిధగా నమోదైంది. మండలంలో మొత్తం ఓటర్లు 37,131 ఉన్నారు.1 వ పోలింగ్ బూత్‌లో 85.76శాతం, 2 లో 85.90 శాతం, 3లో 83.86శాతం, 4లో 88.12శాతం, 5లో 86.90శాతం, 6 లో 88.56శాతం, 7 లో 83.75శాతం, 8లో 81.87శాతం, 9లో 89.22శాతం, 10లో 89.14శాతం, 11లో 83.66శాతం, 12లో 78.54శాతం, 13లో 83.60 శాతం, 14లో 83.02 శాతం, 15 లో 83.02 శాతం, 16 లో 83.79శాతం, 17 లో 82.44శాతం, 18 లో 88.73శాతం, 19 లో 80.28 శాతం, 20 లో 79.50శాతం, 21లో 82.26శాతం, 22 లో 80.67శాతం, 23 లో 83.40శాతం, 24లో 86.65 శాతం, 25లో 75.68శాతం, 26లో 78.00శాతం, 27 లో 82.18శాతం, 28 లో 65.31 శాతం, 29 లో 69.65 శాతం, 30లో 71.71 శాతం, 31లో 79.43శాతం, 32 లో 68.58 శాతం, 33 లో 65.65 శాతం, 34 లో 74.44 శాతం, 35 లో 75.27శాతం, 36లో 73.67 శాతం, 37లో 76.10 శాతం, 38లో 84.58శాతం, 39లో 80.29శాతం, 40లో 75.58శాతం, 41లో 89.41శాతం, 42లో 90.00శాతం, 43లో 90.36శాతంగా ఓట్లు నమోదయ్యాయి.

లారీ ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన గుడి గుండ్ల వెంకటమ్మ(57)అనే మహిళ వ్యక్తిగత పనుల నిమిత్తం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కిరాణం షాప్ కు వెళ్లి రోడ్డు దాటుతున్న క్రమంలో తొర్రూర్ నుండి పాలకుర్తి వెళ్ళు లారీ ఏపీ 39 టియు 5410 లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాంజీ నాయక్ తెలిపారు.

ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి: కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో అసెంబ్లీ ఎన్నికలు 2023 ఈనెల మూడవ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు చేపట్టే కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ మొదలవుతున్నందున 6 గంటలకు పాత్రికేయులు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ముందుగా కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా మ్యాపు రూపంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. భారికేడ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కేంద్రాలను సూచించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు.కౌంటింగ్ కేంద్రం ఆవరణ లోనికి ఇతరులకు అనుమతి ఇవ్వరాదన్నారు. పనులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాలలో లైటింగ్ ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి మైక్రో అబ్జర్వర్ లకు ఈనెల 2వ తేదీ ఉదయం 10 గంటలకు ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ సమావేశంలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. సెల్‌ఫోన్లు కౌంటింగ్ కేంద్రాలలోనికి అనుమతించబోమని తెలియజేశారు పార్టీ ప్రతినిధుల ఏజెంట్లకు ఐడి కార్డులు జారీ చేసేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. మీడియా పాయింట్ ఏర్పాట్లను డిపిఆర్ఓ చూడాలని తెలియజేస్తూ మైకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా సెంటర్లో ఎల్ఈడి ఏర్పాటు చేయాలని గ్రౌండ్ వాటర్ అధికారి ఎన్నికల నోడల్ అధికారి సురేష్ ను ఆదేశించారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు వాహనాలన్నింటినీ డిగ్రీ కళాశాలలో నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామన్నారు అధికారుల వాహనాలు మాత్రమే కౌంటింగ్ కేంద్రం ఆవరణలోకి అవకాశం కల్పిస్తామన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లు పాల్గొంటున్న సిబ్బందికి త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ డోర్నకల్ మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారులు నరసింహారావు అలివేలు జిల్లా డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గ నోడల్ అధికారులు సుధాకర్ సూర్యనారాయణ ఇంజనీరింగ్ అధికారి అరుణ్ కుమార్ గ్రౌండ్ వాటర్ ఎన్నికల నోడల్ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు రాజ్యాంగ వరం

ఓటు హక్కు వినియోగించుకోవడం రాజ్యాంగం కల్పించిన వరమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అన్నారు. జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలలో ప్రజలు పోలింగ్‌కుపెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడం ఓటర్లలో పెరిగిన చైతన్యంగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంపై మరింత నమ్మకాన్ని పెంచారని ఇది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరికి తెలియజేసినందుకు ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఆదర్శవంతంగా పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దడమే కాక సహకారం అందించిన సిబ్బందికి ఈమహా యజ్ఞంలో భాగస్వాములైన పాత్రికేయులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎయిడ్స్ నివారణకు పటిష్ట చర్యలు: డీఎంహెచ్‌వో అంబరీష

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో ఎయిడ్స్ నివారణకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మూడు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా సహాయ చర్యలు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు డిఎం ఎండిఓ డాక్టర్ అంబరీష తెలిపారు నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఐఎంఎ హాల్ పత్తిపాక రోడ్డులో డాక్టర్ అంబరీష్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బిందుశ్రీ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ "లెట్ కమ్యూనిటీస్ లెడ్" అనే నినాదంతో మనం ఎయిడ్స్ దినం జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవం జరగ గా తల్లికి మరియు బిడ్డకు మందులు అందించడం జరిగింది అన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 3770 మంది సుఖ వ్యాధులు సోకిన వారిని గుర్తించి చికిత్స అందించడం జరిగిందని అదేవిధంగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 1415 యూనిట్ల రక్తం సేకరించి వినియోగించినామన్నారు. జిల్లాలో 17 రక్తదాన శిబిరాలు నిర్వహించి 670 యూనిట్ల రక్తం కూడా సేకరించడం జరిగింది అన్నారు. హెచ్ఐవి సోకిన వ్యక్తులు వివక్షతకు గురి కాకుండా ఆత్మస్థైర్యంతో మంచి జీవితం గడుపుటకు 1412 మందిని పిఎల్ హెచ్ఐవి నెట్వర్క్ తో అనుసంధానం కూడా చేయడం జరిగిందని హెచ్ఐవి సోకిన వారికి టీబీ పరీక్ష చేయించుటకు గాను అదే విధంగా హెచ్ఐవి రక్త పరీక్ష కేంద్రాలకు ఏఆర్టీ కేంద్రంలను తెమడ పరీక్ష కేంద్రాలతో అనుసంధానం చేశామన్నారు జిల్లాలో అన్ని డిగ్రీ, జూనియర్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ లను స్థాపించి హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం అదేవిధంగా రక్తదాన శిబిరాలను కూడా నిర్వహి స్తున్నామని జిల్లాలో ప్రమాదకర గ్రూపులైన స్వలింగ సంపర్కులు, ఫిమేల్ సెక్స్ వర్కర్స్ వలస కార్మికులు ఆటోడ్రైవర్లు హెచ్ఐవి కి గురి కాకుండా వారి ద్వారా ఇతరులకు వ్యాపించకుండా మూడు స్వచ్ఛంద సేవ సంస్థలు జిల్లాలో పనిచేస్తు న్నాయన్నారు.హెచ్ఐవి ఉన్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించుటకు ముఖ్యమైన కూడళ్లలో, ఆసుపత్రులలో సమాచార హోర్డింగ్స్, వాల్ రైటింగ్ కూడా చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవా సంస్థ సహాయంతో హెచ్ఆర్జీఎస్ కు 10 కేజీల బియ్యం ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు, డిగ్రీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి పై క్విజ్ కార్యక్రమం, డ్రామా మరియు మారథాన్ పెట్టి బహుమతితో పాటు సర్టిఫికెట్ తో పాటు, క్యాష్ ప్రైజ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈసం దర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి ఉత్తమ సేవలు అందించిన వైద్యాధికారులకు, ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్య క్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ వెంకట్ రాములు, ఆర్ ఏం ఓ డాక్టర్ వైదేహి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ చైర్మన్ వరప్రసాద్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నెహ్రూ నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్. శ్రవణ్ డిపిఎమ్ఓ రవీందర్రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి, కె.వి.రాజు,మరియు డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి


నవతెలంగాణ-తొర్రూరు



ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.వనజ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తర్వాత కాకుండా రాకముందే దానిని నిర్మూలించాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆస్పత్రులలో రక్త మార్పిడి జరిగినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. విద్యార్థులు కూడా తగిన జాగ్రత్తలు పాటించి శరీర శుభ్రత ఎటిస్తే ఎలాంటి అంటువ్యాధులు రాకుండా ఉండవచ్చని తెలిపారు. రాబోయే తరంవారికి కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ స్నేహలత, రజని, రేణుకా దేవి, ప్రవళిక, పావని, సుమశ్రీ తదితరులు పాల్గొన్నారు

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ..

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఉగ్గంపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉగ్గంపల్లి గ్రామంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎయిడ్స్ రాకుండా ముందుగా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సమాజంలో స్వేచ్ఛగా జీవించే విధంగా మన వంతు భరోసా ఇవ్వాలని, ప్రజల్లో ఉన్న సోషల్ స్టిగ్మాని తొలగించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు నర్సుభాయి, శ్యామల, శ్రీవాణి, ఆశాలు ఉపేంద్ర, కల్పన తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

నవతెలంగాణ-మహదేవపూర్



మిరపలో వైరస్ తెగుళ్లు.. ఆందోళనలో రైతులు

- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మిరప పంట ప్రస్తుతం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా మిరప పంటను చీడపీడలు ఆసిస్తుండటంతో రైతులకు నిరాశ కలిగిస్తోంది. అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.మండలంలో తాడిచెర్ల, మల్లారం,పెద్దతూ%శీ%డ్ల,కిషన్ రావుపల్లి, అడ్వాలపల్లి, దుబ్బపేట, ఆన్‌సాన్‌పల్లి,నాచారం గ్రామాల్లో దాదాపు 6,560 ఎకరాల మిరప పంటలు వేసినట్లు సమాచారం. పిప్రోనిల్ 5 శాతం, ఎస్ సి 2 మిల్లీ లీటర్లకు లీటర్ నీటికి లేదా డైపెన్ దయురాన్ 50 శాతం 15 గ్రాములను లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.



లద్దే పురుగు నివారణకు...

నోవాల్యురన్ 0.75 మిల్లీ లీటర్లను లీటర్ నీటికి లేదా స్పైనో సాడ్ 0.25 మిల్లీ లీటర్లను లీటర్ నీటికి లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాములను లీటర్ నీటికి లేదా క్లోరాంటనిలిప్రోల్ 0.3 మిల్లీ లీటర్లను లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని వ్యవసాయ అధికారులు చెప్పారు.

కింది ముడత నివారణకు...

నీటిలో కరిగే గంధకం 80శాతం, 3 గ్రాములను లీటర్ నీటికి లేదా స్పైరో మేసిపెన్ 0.8 మిల్లీ లీటర్లను లీటర్ నీటికి లేదా ప్రాపర్ గైట్ 57శాతం, 2మిల్లీ లీటర్లను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.



క్షణిక సుఖాల కోసం జీవితాలను కోల్పోవద్దు

నవతెలంగాణ-టేకుమట్ల

క్షణిక సుఖాల కోసం విలువైన జీవితాలను కోల్పోవద్దని మండలంలోని వెలిశాల పీహెచ్‌సి డాక్టర్ ఆశాజ్యోతి అన్నారు. డిసెంబర్-1న ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది తో కలిసి పీహెచ్‌సీ ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ అస్మా ఫాతిమా, ఎల్లి బుచ్చిబాబు, ఫార్మసిస్ట్ విద్యా సాగర్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, సతీష్, ఏఎన్ఎంలు రాజేశ్వరి, లావణ్య, ఆశా కార్యకర్తలు తిరుమల, కోమల, రమ, పావని, సరిత, తదితరులు పాల్గొన్నారు.

అంబట్‌పల్లి గ్రామంలో...

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలం అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని అంబట్‌పల్లి గ్రామములో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.

అపరిచిత లైంగిక సంపర్కం ఏర్పర్చుకోవద్దు

- జిల్లాలో 321మంది హెచ్ఐవీ బాధితులు
- ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు
- వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ విపిన్

నవతెలంగాణ - ములుగు






అపరిచిత వ్యక్తులతో లైంగిక సంపర్కము ఏర్పరచుకోకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ విపిన్ తెలిపారు.డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా ఆసుపత్రి ములుగు సమావేశ మందిరంలో జిల్లా ఎయిడ్స్ అండ్ క్షయ వాది ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవీందర్ అధ్యక్షతన వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ విపిన్ హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరయి థీమ్, "లెట్ కమ్యూనిటీస్ లీడ్", హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో సమాజం పాత్ర ఎంతగానో ఉందని అన్నారు. ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలని, హెచ్ఐవి ఎయిడ్స్ గురించి, నివారణ గురించి,ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంపర్కము ఏర్పరచుకోకూడదని, దానివల్ల హెచ్ఐవి సోకే రిస్క్ ఎక్కువగా ఉంటుందని, తెలిపారు. ములుగు జిల్లాలో హెచ్ఐవి సోకి చికిత్సలో ఉన్నవారు ప్రస్తుతము 321 మంది ఉన్నారని ,121 మందికి ఆసరా పింఛన్లు అందుతున్నాయని తెలిపారు.జిల్లా ఆసుపత్రి ములుగు సూపర్డెంట్ డాక్టర్ జాన్సన్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ కేంద్రాలు, జిల్లా ఆసుపత్రిలో, ఏటూర్ నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఉన్నాయని, ప్రతి గర్భిణీ స్త్రీ, ఇతరులు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం హెచ్ఐవి పరీక్షలు నిర్వహించిన వారు 100,939 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 235 మందికి హెచ్ఐవి సోకినట్లు నిర్ధారణ జరిగిందని తెలిపారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ హెచ్ఐవి అనునది అంటువ్యాధి కాదని, ఇది అంటించుకునే వ్యాధి అని, ఇది నాలుగు రకాలుగా వ్యాపిస్తుందని,అరక్షిత లైంగిక సంపర్కం వలన, కలుషితమైన రక్త మార్పిడి వలన, కలుషిత సూదులు వాడటం వలన హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తుందని తెలిపారు.హెచ్ఐవి సోకకుండా ఉండాలంటే సురక్షితమైన లైంగిక సంపర్కం ఉండాలని, సాధ్యమైనంత వరకు భార్యాభర్తలు విశ్వాసంగా కలిగి ఉండటం, వారితో మాత్రమే లైంగిక సంపర్కం కలిగి ఉండాలని అన్నారు. లేని పరిస్థితుల్లో నిరోద్ తప్పకుండా వాడాలని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్న దశలో బ్లడ్ బ్యాంకుల నుండి మాత్రమే రక్తము తెప్పించి ఎక్కించుకోవాలని, కలుషి తమైన సూదులు, నీడిల్స్ వాడకుండా ఉండాలని, గర్భిణీ దశలో తప్పకుండా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమంలో ఈ సంవత్సరం ఉత్తమ సేవలు అందించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సర్టిఫికెట్స్, మెమెంటోలు అందించారు. అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ తో మరణించిన వారికి వారి ఆత్మ శాంతి కలగాలని క్యాండిల్ లైట్ ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈనాటి కార్యక్రమంలో, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి,డెమో తిరుపతయ్య,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సాంబయ్య, జయరాజు, సంజీవరావు, ఐసీటీసీ కౌన్సిలర్ కుమార్ సింగ్, వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం సిబ్బంది జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది, మరి స్వచ్ఛంద సంస్థకు సంబంధించిన సిబ్బంది, చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

- నాలుగు లక్షల పదివేలు దొంగిలించిన వైనం

నవతెలంగాణ-మంగపేట

జీవనోపాధికోసం ఓ వాహనం కొందామని అప్పుగా తెచ్చుకున్న నగదును దొంగలు కాజేసిన ఉదంతం శుక్రవారం మండలంలోని కమలాపురం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుని కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కమలాపురం గ్రామానికి చెందిన ఎనగందుల లక్ష్మణ్ బతుకు దెరువు కోసం ఓ వాహనం కొనుగోలు చేసుకుందామని నాలుగు లక్షల పదివేల రూపాయల నగదును సమకూర్చుకుని ఇంట్లో పెట్టి కమలాపురం గ్రామంలోని గుడ్డెలుగులపల్లిలో వీధిలో తన మామగూడెల్లి సత్యం కొత్తగా కట్టుకుంటున్న ఇంటి ధర్వాజ పూజ కోసం లక్ష్మణ్ అతని భార్య ఇద్దరు కలిసి ఉదయం పది గంటలకు వెళ్ళారు. ఈ కార్యక్రమం పూర్తి చేసుకొని సాయంత్రం 3:30 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూసే సరికి బీరువా పగిలి ఉందని వాహనం కోసం దాచుకున్న నగదు 4,10,000 రూపాయలు చోరీ జరిగిందని లక్ష్మణ్ బోరున విలపిస్తూ తెలిపాడు. కాగా ఈ సమాచారం స్థానిక పోలీసులకు తెలిపినట్లు లక్ష్మణ్ వెల్లడించాడు.





అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. మంథని పట్టణ బీఆర్ఎస్ నాయకుడు సముద్రాల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని అపోలో రిచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని పుట్ట తెలుసుకొని శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాస్ ను పరామర్శించారు. అధైర్యపడవద్దు పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నన్ను చంపేందుకు కుట్ర చేశారు

- సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అనుచరులు నన్ను చంపాలని చూస్తున్నారని, అందులో భాగంగానే నిన్న లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు నాపై పోలింగ్ కేంద్రంలో మూకుమ్మడి దాడి చేశారని గణపురం సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ సమయంలో మధ్యాహ్నం 3:20 నిమిషాలకు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు 40 మంది ఒకేసారి పోలింగ్ కేంద్రంలోకి చొరబడి దాడి చేశారన్నారన్నారు. పోలీసులు, తన మిత్రులు, గ్రామ ప్రజల సహాయంతో నేను బయటకు రావడం జరిగిందన్నారు. సమయానికి మా వాళ్ళు రాకపోతే నన్ను చంపేవారన్నారు. నాకు క్లిష్ట పరిస్థితుల్లో అండగా ఉన్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. రాజకీయాల్లో నిస్వార్థ సేవ చేస్తున్న నన్ను చంపాలని చూసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుల నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని సొసైటీ చైర్మన్ కోరారు.

మంథనిలో శ్రీధర్‌బాబు గెలుపు ఖాయం : మొగిలి రాజ్‌కుమార్

నవతెలంగాణ- కాటారం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 30న జరిగిన పోలింగ్ నేపథ్యంలో మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని మొగిలి రాజ్‌కుమార్ ఆశా భావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ పనులు చేపట్టారని అన్నారు. మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబు ఎన్నికలకు ముందుకే ఖాయం అయిందని, ప్రజలు శ్రీధర్ బాబు వైపు నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సోనియమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో తనతో కలిసి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి, నాయకుడికి, శ్రేయోభిలాషికి ధన్యవాదాలు తెలిపారు.

గండ్ర సత్యనారాయణరావు పరామర్శ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడి చేయడం పద్ధతి కాదని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పోలింగ్ కేంద్రంలో జరిగిన దాడిలో లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమల్ల వీరారెడ్డి భూపాలపల్లిలోని స్మార్ట్ కేర్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. కాగా, విషయం తెలుసుకున్న గండ్ర సత్యనారాయణరావు ఆస్పత్రికి వెళ్లి వీరారెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స అం



దించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎస్సార్ వెంట లక్ష్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఒద్దుల విజయ - అశోక్ రెడ్డి, నాయకులు వీరమల్ల సంపత్ రెడ్డి, మామిడాల విజయ్ కుమార్, మొగిలి శంకర్, మొలుగూరి రాజు తదితరులు ఉన్నారు.







క్షణిక సుకాల కోసం జీవితాలను కోల్పోవద్దు

- **ఎయిడ్స్‌కు ఇప్పటికీ మందులేదు**
- **జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె జయరాంరెడ్డి**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

క్షణిక సుఖాల కోసం జీవితాలను కోల్పోవద్దని ఎయిడ్స్ వ్యాధికి ఇప్పటివరకు మందు లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె జయరాం రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి మున్సిపాలిటీ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మందులతో కొద్దిరోజులు బతకడం తప్ప ఎయిడ్స్‌కు పూర్తి నివారణ లేదన్నారు. విచ్చలవిడి శంగారం, అక్రమ సంబంధాలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ బాధితుల వివరాలు గోప్యంగా ఉంచాలని, వారికి కావాల్సిన మందులను అందిచాలని వైద్యాధికారులకు సూచించారు. ఎయిడ్స్ వ్యాధిని రూపుమాపడంలో నిరంతరం సేవలందిస్తున్న వైద్య సిబ్బందిని, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను అభినందించి ప్రశంశ పత్రాలు అందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమా పర్విన్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కే. శ్రీదేవి , మారి స్వంచంద సేవ సంస్థ ప్రతినిధి సదానందం , చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది వెంకటస్వామి, డాక్టర్లు, వాలంటీర్లు, న్యాయసేవాధి కార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌కు మందు లేదు నివారణ ఒక్కటే మార్గం

మహాదేవపూర్ : మండలంలో ఎయిడ్స్ భూతాన్ని తరిమేద్దామని ర్యాలీ తీసి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం రాపల్లికోట, అంబటి పెల్లి గ్రామాలలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీలో నీటినిలువలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. పరసరాల పరిశుభ్రత శుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఏదేని అనారోగ్య సమస్యలు తలెత్తితే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. డాక్టర్ విజయకుమార్ హెల్త్ అసిస్టెంట్ కె సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలి

మంగపేట : ఎయిడ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు యమున పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సంధర్బంగా శుక్రవారం చుంచుపల్లి గ్రామంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఎయిడ్స్ పట్ల యువత అవగాహన కలిగివుండి నిరక్షరాస్యులకు అవగాహన కల్పించడంలో ముందుండాలని తెలిపారు. వైద్యులు వేణు, శైలజ, పిహెచ్ఎన్, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.



ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గణపురం బుద్ధారం గ్రామంలో తెలంగాణ మలిదశ పోరాట తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్(పోలీస్ కిష్టయ్య) 14వ వర్ధంతిని శుక్రవారం ముదిరాజ్ మహాసభ మండలం యూత్ అధ్యక్షుడు పెండ్యాల వెంకటేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ హాజరై కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నిజామాబాద్ జిల్లా బిక్కనూరు మండలం సిపాయిపల్లికి చెందిన కిష్టయ్య ముదిరాజ్ కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ ఆత్మ బలిదానం చేసుకున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కామారెడ్డి పట్టణంలోని సెల్ టవర్ ఎక్కి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను లేఖలో రాసి సర్విస్ పిస్టల్ తో కాల్చుకుని ఆత్మబలిదానం చేసుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు మాలభద్రయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ బుద్ధారం కుల పెద్ద మాల రవి, ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాల రమేష్, ముదిరాజ్ నాయకులు మల్లవెన వేణు, మల్లవెన రాజు సారంగం, గుల్ల భద్రయ్య, సమ్మయ్య, గుల్ల రమేష్, రాజ్ కుమార్ ,సురేష్ ,మాల సతీష్, పోలు దేవేందర్, మల్లవైన రాకేష్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తనతో గత 20 రోజులుగా కలిసి నడిచి అహర్నిశలు కృషి చేసిన మంథని నియోజకవర్గ మండలాల్లోని,అన్ని గ్రామాల, పల్లెల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ నాయకురాళ్లు , యూత్ నాయకులకు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. డిసెంబర్ 3న వెలువడే ఎన్నికల ఫలితాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారని, తెలంగాణ రాష్ట్రంలో 75 నుంచి 80 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకొని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అన్ని వర్గాల ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చాయని, అధికారం చేపట్టిన వందరోజుల్లో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోటరాజాబాపుమండల పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ యూత్ మండల అధ్యక్షులు కటకంఅశోక్, దుద్దిళ్ల శ్రీను బాబు అభిమానులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామానికి చెందిన అంబాల బాబు అనారోగ్యంతో మతిచెందగా శుక్రవారం ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ఆదే శాల మేరకు బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్‌చారి మృతుని కుటుం బానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ. కుటుంబానికి కేసీఆర్ గారి ప్రభుత్వం ద్వారా గహ లక్ష్మి ఇల్లు ఆల్రెడీ సాంక్షన్ చేసినాము. అలాగే కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని. హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెలిశాల స్వరూప, పిఎసిఎస్ డైరెక్టర్ శ్యామల జ్యోతి సమ్మె రెడ్డి, వరదం వరదరాజు, భూక్య సుమలత, బజారు క్రాంతి, గంగేల్లి భరత్ పత్రి పూర్ణ గంగెల్లి భరత్, యాకోబు, పసుల భద్రయ్య, గడ్డం సారయ్య ,పసుల సమ్మయ్య,గడ్డం ప్రవీణ్, జనగాం రాములు తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్లలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు కార్తిక శోభ సంతరించుకుంది. కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు వాయినాలు సమర్పించారు. అనంతరం మహిళలు దీపాలను వెలిగించగా అర్చకులు నరేష్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం వద్ద శుక్రవారం కార్తీక శుక్రవారం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు రావుల సురేష్ తెలిపారు. దాత ఎక్కాల దేవి కుమార్ ధనలక్ష్మి సహకారంతో ఆలయం ముందు పుట్ట దగ్గర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట చేసినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

మహా అన్న సంతర్పణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా ఆలయ కమిటీ వారు ఉసిరి చెట్టు కింద మహా అన్నసంతర్పణ కార్య క్రమం నిర్వహించారు. ఆలయ పూజారి సాయి తేజ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం,స్వాములు ,గ్రామ ప్రజలు అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాములకు ఆలయానికి సహాయ సహకారాలు అందిస్తున్న ఆకుల యుగంధర్ అనిత దంపతులు, యుగంధర్ తల్లి ఆకుల వినోద చేతులమీదుగా అయ్యప్ప స్వాములకు పొడి బిక్ష పెట్టారు. ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఆత్మహత్య చేసుకున్న రైతు మృతి

నవతెలంగాణ-చిట్యాల

పంట కోసం తెచ్చిన అప్పుల బాధ తాళలేక ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ముచినిపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... ముచినిపర్థి గ్రామానికి చెందిన కంచు రాజ్‌కుమార్ అనే రైతు గత సంవత్సరం మిరప పంట వేయగా చీడపురుగుల ప్రభావంతో పంట పూర్తిగా నష్టం వాటిల్లింది. పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక అప్పు ఎలా తీర్చాలని తీవ్ర మనస్థాపానికి గురై నవంబర్ 18న తప పంట చేనులో పురుగుల మందు సేవించగా గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హనుమకొండ మాక్స్ కేర్ హాస్పిటల్‌కు తరలించారు. చికత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడి తల్లి రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.